క్లుప్తంగా

పెండింగ్ మెడికల్ బిల్లులు అందించాలి

నారాయణపేట రూరల్ : పెండింగ్‌లో ఉన్న మెడికల్ బిల్లులను వెంటనే చెల్లించాలని రిటైర్డ్ ఉద్యోగుల సంఘం జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు మనోహర్‌గౌడ్, వకీల్ సంతోష్‌కుమార్ డిమాండ్ చేశారు. శుక్రవారం స్థానిక సిటిజన్ క్లబ్ ఆవరణలో విలేకరులతో మాట్లాడారు. రిటైర్డ్ ఉద్యోగులకు ఈహెచ్ఎస్‌ను సైతం వెంటనే అమలు చేయాలని కోరారు. సమావేశంలో జయతీర్థ, బాలరాజు, ఎల్లప్ప, సంఘం నాథ్, ఎంఎస్‌కుమార్, నారాయణ పాల్గొన్నారు.

రైతు సదస్సును విజయవంతం చేయండి

నర్వ: మండలంలోని పెద్దకడ్మూర్‌లో నేడు నిర్వహించనున్న రైతు సదస్సును విజయవంతం చేయాలని ఏఈఓ వెంకట్రాములుగౌడ్ ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఈ సందర్భంగా రైతువేదికలో ఉదయం 10 గంటలకు నిర్వహించనున్న రైతు సదస్సులో క్లస్టర్ గ్రామాలైన ఎల్లంపల్లి, బెక్కర్‌పల్లి, పెద్దకడ్మూర్ గ్రామాల రైతులు పాల్గొనాలని పిలుపునిచ్చారు.

కాంగ్రెస్ గెలుపే ధ్యేయంగా పనిచేస్తాం

నారాయణపేట: రాబోయే అసెంబ్లీ ఎన్నికల్లో నియోజకవర్గంలో కాంగ్రెస్ ధ్యేయంగా చేస్తామని, అందుకు గాను త్వరలోనే తాను పార్టీలో కీలకంగా వ్యవహరిస్తూ ప్రచార బాధ్యతలు చేపడతానని మాజీ ఎమ్మెల్యే చిట్టెం నర్సిరెడ్డి మనుమరాలు డాక్టర్ చిట్టెం పర్ణిక రెడ్డి అన్నారు. శుక్రవారం ఆమె స్థానిక విలేకరులతో మాట్లాడారు. రాష్ట్రంలో త్వరలో జరిగే సార్వత్రిక ఎన్నికల్లో జిల్లాలో కాంగ్రెస్ పార్టీ గెలుపు కోసం కృషి చేస్తానన్నారు. వెనుకబడిన ఈ ప్రాంత అభివృద్ధి కోసం తన తాత, తండ్రి ప్రాణత్యాగాలు చేశారన్నారు. జయమ్మ చెరువు లిఫ్టు ఇరిగేషన్ ద్వారా సాగునీరు అందించాలన్న వారి ఆశయ సాధనకు కృషి చేస్తానన్నారు. చిట్టెం అభిమానులకు, పార్టీ నాయకులకు కార్యకర్తలకు ఈ సందర్భంగా కృతజ్ఞతలు తెలిపారు.

ప్రభుత్వ భూమిని స్వాధీనం చేసుకోవాలి

మద్దూరు: పట్టణ శివారులోని ప్రభుత్వ భూములు గుర్తించి అధికారులు స్వాధీనం చేసుకోవాలని మద్దూరు-2 ఎంపీటీసీ వెంకటయ్య తహసీల్దార్ చింత రవికి శుక్రవారం వినతి అందజేశారు. డబుల్ బెడ్రూం ఇళ్ల కోసం, ఇతర ప్రభుత్వ కార్యాలయాలు, ఆట స్థలాల కోసం భూమి అవసరమని, ఇందు కోసం రెవెన్యూ అధికారులు సర్వే చేయాలని కోరారు. సర్వే నంబర్ 292లో అసైన్‌మెంట్ పోను మిగులు భూమిని సర్వే చేసి హద్దులు ఏర్పాటు చేయాలని కోరారు.

బాలకేంద్రానికి కుర్చీలు బహూకరణ

నారాయణపేట రూరల్: మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ నందునామాజీ సొంత డబ్బులతో శుక్రవారం స్థానిక బాలకేంద్రానికి 20 కుర్చీలను బహూకరించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. ఎంతో మంది కళాకారులను తయారు చేస్తున్న బాలకేంద్రానికి ప్రతి ఒక్కరు ఆర్థికంగా, వస్తురూపంలో సహకరించాలని కోరారు. సూపరింటెండెంట్ మహిపాల్‌రెడ్డి, సంగ నర్సింహులు, జ్ఞానామృత, వసంత్, రామకృష్ణ పాల్గొన్నారు.

రోడ్డు పనులకు భూమి పూజ

మద్దూరు: కొత్తపల్లి మండలంలోని నిడ్జింత నుంచి తుపాకితండాకు మట్టి రోడ్డు పనుల కోసం నిడ్జింత సర్పంచ్ లావణ్య శుక్రవారం భూమి పూజ చేశారు. పంచాయతీ నిధులతో ఈ మట్టి రోడ్డు పనులు ప్రారంభించనున్నట్లు పేర్కొన్నారు. రూ.3 లక్షలతో ఈ రోడ్డును చేపట్టినట్లు పేర్కొన్నారు. రాజశేఖర్‌రెడ్డి, ఎంపీటీసీ కాంతరెడ్డి, జగ్గప్ప తదితరులు పాల్గొన్నారు.

బీజేపీతోనే అభివృద్ధి సాధ్యం

నారాయణపేట రూరల్ : దళితులు పూర్తి స్థాయిలో అభివృద్ధి చెందాలంటే బీజేపీ ప్రభుత్వం రాష్ట్రంలో కొలువుదీరాల్సిందేనని ఎస్సీ మోర్చా రాష్ట్ర కన్వీనర్ విజయ్‌కుమార్ అన్నారు. స్థానిక పార్టీ కార్యాలయంలో బీజేపీ దళితమోర్చా జిల్లా సమావేశాన్ని శుక్రవారం నిర్వహించారు. దళితులను ముఖ్యమంత్రి మోసం చేశారని, మూడెకరాల భూమి హామీ విస్మరించాలరని అన్నారు. అనంతరం సీనియర్ నాయకులు, మాజీ ఎంపీటీసీ అప్ప అశోక్, నారాకొండయ్యను రాష్ట్ర కార్యవర్గ సభ్యులుగా నియమించి, పత్రాలు అందించారు. రైతురుణమాఫీ, డబుల్ బెడ్‌రూం తదితర అంశాలపై తీర్మానాలు చేశారు. సమావేశంలో జిల్లా అధ్యక్షుడు పగడాకుల శ్రీనివాసులు, ప్రధాన కార్యదర్శి ప్రభాకర వర్ధన్, కిరణ్, నర్సింహులు, మోహన్, ప్రకాష్ పాల్గొన్నారు.

ఎంఈఓ సేవలు వెలకట్టలేనివి

నర్వ: విశ్రాంత ఎంఈఓ లక్ష్మీనారాయణ సేవలు వెలకట్టలేనివని పీఆర్‌టీయూ అధ్యక్షుడు సూరం వెంకటేష్ అన్నారు. శుక్రవారం మండల ఎంఈఓగా విధులు నిర్వర్తించి పదవీ విరమణ చేసిన లక్ష్మీనారాయణ సన్మాన సభ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన్ను శాలువాలు, పూలమాలలతో ఘనంగా సత్కరించి జ్ఞాపికలతో సన్మానించారు. రమేష్‌కుమార్, సూరం వెంకటేష్, రాజేష్‌కుమార్, మల్లేష్ తదితరులు పాల్గొన్నారు.


మద్దూరులో..


బీజేపీ కార్యాలయంలో..


రాష్ట్ర సరిహద్దు ఎక్సైజ్ చెక్‌పోస్టులో


మాగనూర్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో

ఘనంగా దశాబ్ది ఉత్సవాలు


ఊట్కూర్‌లో గ్రామపంచాయతీ వద్ద

నారాయణపేట టౌన్: దశాబ్ది ఉత్సవాలను పురస్కరించుకుని శుక్రవారం జిల్లా కేంద్రంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో స్థానిక ఎమ్మెల్యే ఎస్.రాజేందరెడ్డి హాజరై జాతీయ జెండాను ఆవిష్కరించి గౌరవందనం చేశారు. మున్సిపల్ చైర్‌పర్సన్ గందె అనసూయ, మున్సిపల్ కమిషనర్ సునీత, ఎంపీపీ అమ్మకోళ్ల శ్రీనివాస్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

నారాయణపేట రూరల్ : రాష్ట్ర ఆవిర్భావ వేడుకలను పట్టణం, మండలంలో శుక్రవారం ఘనంగా నిర్వహించుకున్నారు. ఎస్పీ ఎస్.వెంకటేశ్వర్లు, విద్యాశాఖ సెక్టోరియల్ అధికారి రాజేంద్రకుమార్, డీఎంహెచ్ఓ జయచంద్రమోహన్, ఆర్టీసీ డీఎం ఆంజనేయులు, ఎంపీపీ అమ్మకోళ్ల శ్రీనివాస్‌రెడ్డి, ఎమ్మెల్యే రాజేందర్‌రెడ్డి ఆయా పార్టీల నాయకులు వేడుకల్లో పాల్గొన్నారు.

మక్తల్: రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవాన్ని శుక్రవారం మక్తల్ పట్టణంలో ఘనంగా నిర్వహించారు. పలు వీధుల్లో ప్రభుత్వ కార్యాలయాల వద్ద జాతీయ జెండాలు ఆవిష్కరించి వివిధ రాజకీయ పార్టీల కార్యాలయాల వద్ద జెండాలను ఆవిష్కరించారు. మక్తల్ ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం ఎదుట ఎమ్మెల్యే చిట్టెం రాంమోహన్‌రెడ్డి జాతీయ జెండా ఎగురవేశారు. మక్తల్ పోలీస్‌స్టేషన్‌లో సీఐ కార్యాలయం ఎదుట సీఐ సీతయ్య, పోలీస్‌స్టేషన్‌లో ఎస్ఐ పర్వతాలు , తహసీల్దార్ కార్యాలయం వద్ద తహసీల్దార్ తిరుపతయ్య, ఎంపీడీఓ కార్యాలయం వద్ద మక్తల్ ఎంపీపీ వనజ జాతీయ జెండాలు ఎగురవేశారు.

- ఊట్కూర్ మండలంలో తెలంగాణ ఆవిర్భావ దినోత్సవ వేడుకలను శుక్రవారం ఘనంగా నిర్వహించారు. ప్రభుత్వ, ప్రైవేట్ కార్యాలయాల వద్ద జాతీయ పతాకాలను ఎగురవేసి మిఠాయిలు పంపిణీ చేశారు.
- తిప్రాస్‌పల్లి గ్రామపంచాయతీ వద్ద పారిశుద్ధ్య కార్మికులకు సర్పంచ్ సుమంగళి చేతులమీదుగా దుస్తులు, పరికరాలు పంపిణీ చేశారు.
- రాష్ట్ర సరిహద్దులోని ఎక్సైజ్ చెక్‌పోస్టులో విధులు నిర్వహిస్తున్న సిబ్బంది తెలంగాణ ఆవిర్భావ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు.

ధన్వాడ: మండలంలో సర్పంచ్ చిట్టెం అమరేందర్ రెడ్డి, ఎమ్మార్వో నాగరాణి, ఎంపీపీ పద్మిబాయి, ఏఓ ప్రదీప్‌కుమార్, ఏఎస్ఐ వెంకటేశ్వర్లు ఆయా పార్టీల నాయకులు తదితరులు పాల్గొన్నారు.

మరికల్: మండలంలో వైస్ ఎంపీపీ రవి, సర్పంచ్ గోవర్ధన్, ఎంపీడీఓ యశోదమ్మ, రాజవర్ధన్‌రెడ్డి, గోపాల్, మల్లికార్జున్, శ్రీనివాసరావు, చంద్రశేఖర్, మంజుల తదితరులు పాల్గొన్నారు.

మద్దూరు: మండలంలో ఎస్ఐ శీనయ్య , సర్పంచ్ అరుణ, ఎంపీపీ విజయలక్ష్మి, తహసీల్దార్ చింత రవి, ఎంపీడీఓ విజయలక్ష్మి, పీఏసీఎస్ చైర్మన్ జగదీశ్వర్, బీఆర్ఎస్ అధ్యక్షుడు వెంకటయ్య, ఎంపీటీసీలు, సర్పంచ్‌లు పాల్గొన్నారు.

కోస్గి: మండలంలోని అన్ని గ్రామాల్లో వేడుకలు నిర్వహించారు. తహసీల్దార్ మమత, ఎస్ఐ శ్రీనివాసులు, మున్సిపల్ చైర్మన్ మ్యాకల శిరీష, పీఏసీఎస్‌లో చైర్మన్ భీంరెడ్డి జెండాలను ఆవిష్కరించారు.


మక్తల్‌లో ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం ఎదుట జెండా ఎగురవేస్తున్న ఎమ్మెల్యే చిట్టెం రామ్మోహన్‌రెడ్డి


జిల్లా పోలీసు కార్యాలయంలో..


కృష్ణ తహసీల్దార్ కార్యాలయం ఎదుట


జిల్లా కేంద్రంలో జెండా ఆవిష్కరిస్తున్న ఎమ్మెల్యే ఎస్.రాజేందర్‌రెడ్డి


నర్వ విండో కార్యాలయంలో జెండా ఎగురవేస్తున్న చైర్మన్ బంగ్లా లక్ష్మీకాంత్‌రెడ్డి


మరికల్ ఎంపీడీఓ కార్యాలయంలో..


కోస్గి మున్సిపల్ కార్యాలయంలో..


కొత్తపల్లిలో..


మద్దూరులో..


ధన్వాడ ఎంపీడీఓ కార్యాలయంలో..

కంటి వెలుగును సద్వినియోగం చేసుకోవాలి


చిన్నపోర్ల లో కంటివెలుగు కార్యక్రమాన్ని ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే చిట్టెం

ఊట్కూర్: కంటి వెలుగు కార్యక్రమాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని ఎమ్మెల్యే చిట్టెం రాంమోహన్‌రెడ్డి కోరారు. శుక్రవారం మండలంలోని చిన్నపొర్లలో కంటి వెలుగు కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. 18 ఏళ్లు పైబడిన వారందరూ కంటి పరీక్షలు నిర్వహించుకోవాలని సూచించారు. ఎంపీపీ ఎల్కోటి లక్ష్మి, జెడ్పీటీసీ అశోక్ కుమార్‌గౌడ్, సాయిరాం గుప్త, శ్రీనివాస్ శెట్టి తదితరులు పాల్గొన్నారు.

అంధత్వ నివారణకు 'కంటి వెలుగు'

మాగనూర్: సర్వేంద్రియానం నయనం ప్రధానమని, తెలంగాణ రాష్ట్రంలో అంధత్వ నివారణే లక్ష్యంగా సీఎం కేసీఆర్ ఉచితంగా కంటి పరీక్షలు నిర్వహిస్తున్నారని మాగనూర్ జెడ్పీటీసీ వెంకటయ్య, ఎంపీటీసీ ఎల్లారెడ్డి అన్నారు. శుక్రవారం మండల పరిధిలోని బైరంపల్లిలో కంటి వెలుగు కేంద్రాన్ని వారు రిబ్బన్ కట్టింగ్ చేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడారు. రాష్ట్రంలోని పౌరులందరికీ కంటి పరీక్షలు నిర్వహించి కంటి అద్దాలు ఉచితంగా అందజేశారు. మంజుల, ఎల్లారెడ్డి, నవీన్, రాఘవేంద్ర తదితరులు పాల్గొన్నారు.

ధన్వాడ: కంటి వెలుగు పథకంను ప్రతి ఒక్కరు సద్వినియోగం చేసుకోవాలని హన్మన్‌పల్లి సర్పంచ్ గోవింద్‌నాయక్ అన్నారు. పంచాయతీ కార్యాలయంలో కంటివెలుగు కార్యక్రమాన్ని శుక్రవారం ప్రారంభించారు.

సోనియాగాంధీ చిత్రపటానికి క్షీరాభిషేకం


క్షీరాభిషేకం చేస్తున్న కాంగ్రెస్ నాయకులు

మాగనూర్, నర్వ: తెలంగాణ ప్రజల ఆకాంక్షను గుర్తించి తెలంగాణ ఇచ్చిన ఘనత సోనియాదే అని కాంగ్రెస్ నాయకులు బీసం చెన్నయ్యసాగర్ అన్నారు. శుక్రవారం నర్వలో తెలంగాణ దశాబ్ది ఉత్సవాల సందర్భంగా అంబేడ్కర్ చౌరస్తాలో మువ్వన్నెల జెండాను ఎగురవేశారు. అనంతరం సోనియగాంధీ చిత్రపటానికి క్షీరాభిషేకం చేశారు.

కోస్గి: కాంగ్రెస్ అధినేత్రి సోనియా గాంధీ ప్రత్యేక రాష్ట్రం ఏర్పాటు చేశారని పలువురు కాంగ్రెస్ నాయకులు అన్నారు. ఈ మేరకు రాష్ట్ర ఆవిర్భావ దినాన్ని పురస్కరించుకొని స్థానిక శివాజీ చౌరస్తాలో సోనియా చిత్ర పటానికి పాలభిషేకం చేశారు. పీసీసీ సభ్యుడు వార్ల విజయ్ కుమార్, మండల అధ్యక్షుడు రఘువర్ధన్ రెడ్డి, పట్టణ అధ్యక్షుడు తుడుం శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

మరికల్: సోనియాగాంధీ చిత్రపటానికి శుక్రవారం కాంగ్రెస్ నాయకులు క్షీరాభిషేకం చేశారు. 2013లో తెలంగాణ రాష్ట్రం ఏర్పాటుకు కృషి చేసిన సోనియ గాంధీ సేవలు ఎప్పటికీ మరవలేమని పార్టీ నాయకులు గుర్తు చేసుకున్నారు. మండల అధ్యక్షుడు వీరన్న, కృష్ణయ్య, హరీష్, రామకృష్ణ, అంజిరెడ్డి, గోవర్ధన్, శేఖర్, సత్యన్న, మొగులప్ప, రఘు పాల్గొన్నారు.

- కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో మక్తల్ పట్టణంలో అంబేడ్కర్ చౌరస్తాలో సోనియా చిత్రపటానికి పాలాభిషేకం చేశారు.
- మాగనూర్ మండల కేంద్రంలోని బస్టాండ్ చౌరస్తాలో సోనియాగాంధీ చిత్రపటానికి కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో పాలాభిషేకం చేశారు.

నల్లబ్యాడ్జీలతో స్వీపర్ల నిరసన


నిరసన తెలుపుతున్న స్వీపర్లు

నారాయణపేట రూరల్ : ప్రభుత్వ పాఠశాలల్లో పని చేస్తున్న స్వీపర్లు శుక్రవారం స్థానిక జెడ్పీ కార్యాలయం ఎదుట నల్లబ్యాడ్జీలతో నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఆ సంఘం జిల్లా అధ్యక్షుడు ఆంజనేయులు మాట్లాడుతూ.. తక్కువ వేతనంతో పదేళ్లుగా విధులు నిర్వహిస్తున్నామని, తమ వేతనాన్ని పెంచాలని డిమాండ్ చేశారు. కనీస వేతనం రూ.21వేలు చేస్తు ఉద్యోగ భద్రత కల్పించాలని విజ్ఞప్తి చేశారు. సమస్య పరిష్కరించకపోతే ఈ నెల 13 నుంచి పాఠశాలల విధులు బహిష్కరిస్తామని హెచ్చరించారు.

గురుకుల పాఠశాలకు విద్యార్థుల ఎంపిక



మాగనూర్: మండల పరిధిలోని నేరడగం మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలకు చెందిన ఏడుగురు విద్యార్థులు 2023 విద్యాసంవత్సరానికి సంబంధించి నిర్వహించిన గురుకుల ప్రవేశ పరీక్షలో ఉత్తమ ప్రతిభ కనబర్చి ఏకంగా ఏడుగు విద్యార్థులు గురుకుల పాఠశాలకు ఎంపికైనట్లు పాఠశాల ప్రధానోపాధ్యాయులు రాములు తెలిపారు. శుక్రవారం మండల ఇన్‌చార్జ్ విద్యాధికారి వెంకటయ్య ఆధ్వర్యంలో విద్యార్థులను ఘనంగా సన్మానించి ప్యాడ్లు అందజేశారు. అనంతరం ఇన్‌చార్జ్ ఎంఈఓగా బాధ్యతలు తీసుకున్న తర్వాత మొదటి సారిగా పాఠశాలకు రావడంతో నేరడగం కాంప్లెక్స్ ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించారు. అశోక్‌గౌడ్, వెంకటయ్య, ఎల్లారెడ్డి, వెంకటయ్య, అనిల్‌గౌడ్ పాల్గొన్నారు.

రాయితీ ఎల్ఈడీలు వాడాలి

కోస్గి: విద్యుత్‌ను ఆదా చేయాలనే లక్ష్యంతోనే ప్రభుత్వం రాయితీపై ఎల్ఈడీ విద్యుత్ బల్బులను అందజేస్తుందని, ప్రజలు విధిగా ఈ బల్బులను వినియోగించి విద్యుత్ ఆదాలో భాగస్వాములు కావాలని మున్సిపల్ చైర్‌పర్సన్ శిరీష అన్నారు. ఈ మేరకు శుక్రవారం మున్సిపల్ కార్యాలయంలో టీఎస్‌రెడ్కో సహకారంతో సీ-క్వెస్ట్ క్యాపిటల్ ఇండియా, నిర్మల ఎంటర్ ప్రైజెస్ కోస్గిలో ఏర్పాటు చేసిన బల్బుల పంపిణీ కార్యక్రమాన్ని ఆమె ప్రారంభించారు. ప్రభుత్వం చేపట్టిన ఈ విద్యుత్ ఆదా పథకం గ్రామీణ విద్యుత్ వినియోగదారులకు గొప్ప అవకాశమన్నారు. వినియోగదారులు కరెంట్ బిల్లులు చూయించి రాయితీ ఎల్ఈడీ బల్బులను తీసుకోవాలన్నారు. ఒక్క మీటరుకు 5 బల్బులు ఒక్కో బల్బు రూ.25 చొప్పున అందజేస్తారన్నారు. ఇళ్లలో వాడే పురాతన ఎర్ర బల్బులను తీసుకొచ్చిన వినియోగదారులకు రూ.15 లకే ఎల్ఈడీ బల్బు అందజేస్తారన్నారు. ఆదివారం మున్సిపల్ కార్యాలయం, జెడ్పీహెచ్ఎస్ బాలుర పాఠశాల బహర్‌పేట్‌లో ప్రత్యేక కౌంటర్లు ఏర్పాటు చేసి బల్బులు పంపిణీ చేస్తారని చెప్పారు. ఈ అవకాశాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలన్నారు. వినియోగదారులు బల్బులు మార్చుకోవాలంటే చెన్నారం రోడ్డులోని లోహితాక్ష్ హార్డ్‌వేర్ అండ్ ఎలక్ట్రికల్స్ దుకాణంలో మార్చుకోవాలన్నారు. కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ శశిధర్, కౌన్సిలర్లు గోవర్ధన్‌రెడ్డి, మాస్టర్ శ్రీను, ఇద్రీస్, భాను నాయక్, రాజేష్, శ్రీనివాస్, రాములు, అహ్మద్ పాష తదితరులు పాల్గొన్నారు.


బల్బుల పంపిణీని ప్రారంభిస్తున్న చైర్‌పర్సన్, తదితరులు

మహార్యాలీని విజయవంతం చేయాలి


మద్దూరులో విలేకరులతో మాట్లాడుతున్న వీరశైవ లింగాయత్‌లు

మద్దూరు: వీరశైవ లింగాయత్ సమస్యల సాధన కోసం ఈ నెల 4న హైదరాబాద్‌లోని ఎగ్జిబిషన్ గ్రౌండ్ నుంచి నాంపల్లి వరకు నిర్వహించనున్న వీరశైవ లింగాయత్ మహార్యాలీని విజయవంతం చేయాలని ఆ సంఘం మండల అధ్యక్షుడు బర్ల జగదీశ్వర్ తెలిపారు. శుక్రవారం మండల వీరశైవ లింగాయత్‌ల సమావేశంలో నిర్వహించారు. అనంతరం విలేకరులతో మాట్లాడారు. లింగాయత్‌లను ఓబీసీలో చేర్చడం, కార్పొరేషన్ ఏర్పాటు చేసినా బడ్జెట్‌లో రూ.10 వేల కోట్లు కేటాయించడం, పేదలకు 80 శాతం రుణాల మంజూరు, బసవేశ్వరుని జీవిత చరిత్రపై పాఠ్యాంశగా చేర్చడం తదితర డిమాండ్ల సాధన కోసం చేపట్టే ఈ మహాధర్నాను విజయవంతం చేయాలని కోరారు. సంఘం నాయకులు బాబుస్వామి, శ్రీశైలం, మల్లికార్జున్, శాంతకుమార్, సతీష్, భూషన్ తదితరులు పాల్గొన్నారు.

దశాబ్ది ఉత్సవాలకు ముస్తాబైన రైతు వేదికలు

దామరగిద్ద: వ్యవసాయ శాఖ ద్వారా చేపట్టనున్న శనివారం చేపట్టనున్న దశాబ్ది ఉత్సవాలకు రైతు వేదికలు ముస్తాబయ్యాయి. ఉదయం 10 గంటలకు రైతులతో వేడుకలను నిర్వహించనున్నట్లు వ్యవసాయ అధికారి అరవింద్, రైతుబంధు సమితి మండల అధ్యక్షుడు రాచప్ప తదితరులు తెలిపారు.